క్లుప్తంగా

క్రిస్మస్ శుభాకాంక్షలు

నెల్లూరు(బారకాసు): నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్.. మాజీ ఎంపీ, పార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి.. ఎమ్మెల్సీ, పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు వారు వేర్వేరు ప్రకటనలను మంగళవారం విడుదల చేశారు.

- క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకోవాలని మేయర్ స్రవంతి ఒక ప్రకటనలో కాంక్షించారు.

నెల్లూరు(సెంట్రల్): యేసు క్రీస్తు ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కాంక్షించారు. ఈ మేరకు క్రిస్మస్ శుభాకాంక్షలను వారు తెలియజేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కుక్కలగుంటలోని వెహికల్స్ షెడ్ వద్ద చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు నిరసనను సీఐటీయూ నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పనిభారం, ఒత్తిడి పెరిగి అనేక మంది కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్‌ఐ పేరుతో జీతాలను కట్ చేస్తున్నా, వారికి ఎలాంటి ప్రయోజనాలు అందడంలేదని చెప్పారు. యూనియన్ నగర కార్యదర్శి అశోక్, డ్రైవర్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మనోజ్, జయకుమార్, లోకేష్, శివ, షఫీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓను కలిసిన నేతలు



నెల్లూరు(అర్బన్): సంతపేటలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ సుజాతను ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ నేతలు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెను సంఘ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో సత్కరించారు. ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడు ఆంజనేయవర్మ, కోశాధికారి ప్రసాద్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య, నేతలు కరుణమ్మ, కిరణ్, సతీష్, రాజేంద్రప్రసాద్, సువర్ణ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



నెల్లూరు(వీఆర్సీ సెంటర్): పొదలకూరు రోడ్డులోని శాంతినగర్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దుప్పట్లు, చీరలను పంపిణీ చేసి, అన్నదానాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, సాల్వేషన్ చర్చి నిర్వాహకుడు తలారి బాలసుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాల్వేషన్ చర్చి డివిజనల్ కమాండర్ రూథర్ శామ్యూల్, కోటేశ్వరరావు, జ్యోతి, విజయప్రసాద్, మేరీ గ్రేస్, చినబాబు, మనోహర్, విక్టోరియా, భరత్, మానస తదితరులు పాల్గొన్నారు.

మెర్రీ క్రిస్మస్



విద్యుద్దీపాలతో ముస్తాబైన సాల్వేషన్ ఆర్మీ చర్చి

నెల్లూరు(బృందావనం): క్రిస్మస్ సంబరాలు మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. దివ్యకాంతులతో అలంకరించిన చర్చిల్లో సుమధుర క్రిస్మస్ గీతాలను ఆలపిస్తూ ప్రత్యేకారాధనలను నిర్వహించారు. నగరంలోని ఏబీఎం కాంపౌండ్‌లో గల ది లోన్‌స్టార్ బాప్టిస్ట్ చర్చిలో ఆరాధనలను కంచర్ల ప్రభుదాస్, సాలి విజయకుమార్ ఆధ్వర్యంలో జరిపారు.

- సంతపేటలోని జేమ్స్ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో రెవరెండ్ జెరోమ్ పాస్టర్ ఆధ్వర్యంలో.. రైల్వేఫీడర్స్ రోడ్డులోని లోన్‌స్టార్ బాప్టిస్ట్ చర్చిలో బెన్హర్‌బాబు ఆధ్వర్యంలో ఆరాధనలను నిర్వహించారు.



- సంతపేటలోని రోమన్ క్యాథలిక్ క్యాథడ్రిల్‌లో మోస్ట్ రెవరెండ్ బిషప్ ప్రకాశం నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలయేసు ప్రతిమను భక్తులకు చూపి దివ్య పూజలు చేశారు. యేసు క్రీస్తు జనన వృత్తాంత విశేషాలను వివరించారు. భక్తులు విశేషంగా దర్శించుకొని కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
- వీఆర్సీ సమీపంలోని బాప్టిస్ట్ చర్చి డౌనీహాల్లో సంఘ కాపరి రెవరెండ్ శ్యామ్‌సన్‌కుమార్ వాక్యోపదేశం చేశారు. అనంతరం బ్రదర్ జానీజో, సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ఈవ్‌లో యువత సంగీత స్తుతి ఆరాధనను ఘనంగా నిర్వహించారు.
- బట్వాడిపాళెంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో రెవరెండ్ హరిపాల్ వాక్యోపదేశం చేశారు.
- నీలగిరి సంఘంలోని హెబ్రోన్ బిలీవర్స్ అసెంబ్లీస్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలను రెవరెండ్ డేవిడ్ దయాసాగర్ నేతృత్వంలో నిర్వహించారు.
- వేదాయపాళెంలోని గుడ్‌న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో ఆరాధనలను రెవరెండ్ రాజశేఖర్ దాసరి ఆధ్వర్యంలో జరిపారు.

క్రిస్మస్ ట్రీ





బట్వాడిపాళెం సెంటర్‌లో విద్యుద్దీపాలంకరణ

భారీ కేక్ కటింగ్

నెల్లూరు(బృందావనం): నగరంలోని బాప్టిస్ట్ చర్చి డౌనీహాల్లో మంగళవారం అర్ధరాత్రి నిర్వహించిన క్రిస్మస్ ఆరాధనలో భారతి సిమెంట్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా మేనేజర్ మల్లికార్జునరెడ్డి, టెక్నికల్ మేనేజర్ ఛాయాపతి మాట్లాడారు. క్రిస్మస్ సందర్భంగా బాప్టిస్ట్ చర్చి డౌనీహాల్లో కేక్‌ను ఏటా కట్ చేస్తున్నామని చెప్పారు. క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ జైల్స్ డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సంఘ కార్యదర్శి గుర్రం అరుణ్‌కుమార్, జానీజో, యూత్ డైరెక్టర్ సంజయ్, కృపారాజన్, మహేష్, జెన్నీజోయల్, ధీరజ్, రవికుమార్, దేవ, హల్దాశ్యామ్‌సన్, ఆషా, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



వేడుకగా ప్రీ క్రిస్మస్ సంబరాలు

నెల్లూరు(బృందావనం): పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ప్రీ క్రిస్మస్ వేడుకలను జెడ్పీ వాకర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. క్రిస్మస్ గీతాలను వాకర్స్ సంఘ సభ్యులు రాణెమ్మ, మేరీ హర్షవర్ధిని ఆలపించారు. కార్యక్రమంలో జెడ్పీ వాకర్స్ సంఘ గౌరవాధ్యక్షుడు తుంగా నారాయణరెడ్డి, అధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, నలుబోలు బలరామయ్యనాయుడు, సుభాష్, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



'కిమ్స్'లో అరుదైన శస్త్రచికిత్స

నెల్లూరు(అర్బన్): తరచూ ఫిట్స్ వస్తూ మెదడు, గుండె, కిడ్నీ, లివర్ తదితర అవయవాలపై ప్రభావం చూపిన రోగికి చికిత్స చేసి ప్రాణాలను కాపాడామని కిమ్స్ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి న్యూరో ఫిజీషియన్ అభినయరెడ్డి తెలిపారు. ఈ మేరకు రోగితో కలిసి ఆస్పత్రిలో విలేకరులతో మంగళవారం మాట్లాడారు. గూడూరుకు చెందిన రాజేష్‌కు పది రోజుల నుంచి జ్వరమొస్తోందని, అక్కడి ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నా, తగ్గకపోగా ఫిట్స్ రావడం ఎక్కువైందని చెప్పారు. ఈ క్రమంలో రాజేష్‌ను తమ ఆస్పత్రికి వారం క్రితం తీసుకొచ్చారని, ఎమర్జెన్సీ వార్డులో చేర్చుకున్నా, ఫిట్స్ తరచూ వచ్చేదని పేర్కొన్నారు. బీపీ, పల్స్ పడిపోయి స్పృహలో లేరని, పరీక్షలు చేయగా.. స్క్రబ్‌టైఫస్ అనే ఇన్‌ఫెక్షన్‌తో గుండె, కిడ్నీ, మెదడు తీవ్ర ప్రభావానికి గురయ్యాయనే అంశం తేలిందని చెప్పారు. హైరిస్క్ తీసుకొని చీఫ్ ఇంటెన్సివిస్ట్ జగదీష్, జనరల్ ఫిజీషియన్ రవికిరణ్, ఎమర్జెన్సీ విభాగ హెచ్‌ఓడీ శ్రీనివాసరెడ్డి, తాను వైద్యం అందించామన్నారు. రిటుక్సిమాబ్ లాంటి ఇంజెక్షన్లు ఉన్నాయని, వీటితో వైద్యం చేయడంతో ఆయన కోలుకున్నారని పేర్కొన్నారు. హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్‌కుమార్, ఈడీ గిరినాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు

నెల్లూరు సిటీ: మైనార్టీ గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ పేర్కొన్నారు. అక్కచెరువుపాడులోని ఏపీ మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం సందర్శించారు. నిలిచిపోయిన పాఠశాల వసతి గృహం, ఉపాధ్యాయుల క్వార్టర్స్, విద్యార్థుల భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు.

వినతిపత్రం అందజేత

నెల్లూరు(అర్బన్): జిల్లాలో మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రషీద్ కోరారు. ఈ మేరకు నగరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వెల్ఫేర్ సలహాదారు షరీఫ్‌కు వినతిపత్రాన్ని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడారు. మహమ్మద్‌లకు బీసీ – ఈ సర్టిఫికెట్ల జారీ విషయమై సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు రఫీ, కోశాధికారి చాన్‌బాషా, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నజీర్‌బాషా, అన్సర్, సర్దార్, అహ్మద్ పాల్గొన్నారు.



ఆహారాన్ని పరిశీలిస్తున్న షరీఫ్

క్యాలెండర్ల ఆవిష్కరణ



నెల్లూరు రూరల్: జిల్లా దేవాంగ సంక్షేమ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్లను రామ్మూర్తినగర్‌లోని జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. దేవాంగ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మన్నెం సతీష్, అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటసురేష్, ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య, కోశాధికారి కొండా మాధవయ్య, కల్యాణ విభాగ అధ్యక్ష కార్యదర్శులు కర్ణా రవింద్ర, మాదాన ఉదయ్‌భాస్కర్, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, న్యాయశాఖ కార్యదర్శి బైనా వీరాస్వామి, యువత అధ్యక్షుడు పన్నెం సురేష్, పడవల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): నగరంలోని శివగిరికాలనీలో పేకాటాడుతున్న పది మందిని చిన్నబజార్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.7100ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు మాట్లాడారు. తమ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నారని గుర్తిస్తే డయల్ 112 లేదా పోలీస్‌స్టేషన్లో సమాచారం అందించాలని కోరారు.

విద్యుత్ బిల్లులను నేడూ చెల్లించొచ్చు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): క్రిస్మస్ సందర్భంగా బుధవారం సెలవైనా, విద్యుత్ బిల్లులను యథావిధిగా చెల్లించొచ్చని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు పనిచేయనున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర కలశాభిషేకం

నెల్లూరు(బృందావనం): మండల పూజలను పురస్కరించుకొని నగరంలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో సహస్ర కలశాభిషేకం, మహాదీపారాధన తదితరాలను భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. ఉభయకర్తలుగా కట్టా చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మి, బాలకవి శరత్‌బాబు, పద్మలలిత, నూతలపాటి రవికుమార్, ఇందిర దంపతులు వ్యవహరించారు. అయ్యప్ప సేవా సమాజ పాలకమండలి అధ్యక్ష, కార్యదర్శులు గూడల శేషగిరిరావు, కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, మోహన్‌రావు, విజయకుమార్, పావళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సూచనలు, సలహాలు తెలియజేయండి

నెల్లూరు(బారకాసు): పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన నూతన విధి విధానాలను నిర్దేశిస్తూ విడుదల కానున్న జీఓపై సందేహాలు, సూచనలుంటే కార్పొరేషన్ కార్యాలయం లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయొచ్చని అదనపు కమిషనర్ నందన్ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పట్టణ ప్రణాళిక విభాగాధికారులు, సచివాలయ కార్యదర్శులు, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు, బిల్డర్లు, సివిల్ ఇంజినీర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన నూతన నిబంధనలు విడుదలవనున్నాయని తెలిపారు. భవన నిర్మాణాలకు సంబంధించిన ప్లాన్ అప్రూవల్‌ను ప్రభుత్వ నిబంధనల మేరకే ఖరారు చేయనున్నామని వివరించారు. సిటీ ప్లానర్ హిమబిందు, ఏసీపీ వేణు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నందన్

పాఠశాలల్లో క్రిస్మస్ కోలాహలం



రత్నంలో..



సాయి మహావిద్యాలయలో..

నెల్లూరు (టౌన్): సరస్వతీనగర్‌లోని రత్నం స్కూల్లో ప్రీ క్రిస్మస్ సంబరాలను మంగళవారం నిర్వహించారు. శాంతాక్లాజ్ తదితర వేషధారణలతో విద్యార్థులు అలరించారు. విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు, ప్రిన్సిపల్స్ నాగేంద్ర, మణిమాల, జాస్మిన్, ప్రపూర్ణ, ఏఓ సునీల్, మేనేజర్ అజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

- వేదాయపాళెంలోని సాయి మహావిద్యాలయలో క్రిస్మస్ సంబరాలను నిర్వహించారు. నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు. కరస్పాండెంట్ నారాయణ పాల్గొన్నారు.

ఈశ్వరీదేవి ఆరాధన మహోత్సవం

నెల్లూరు(బృందావనం): విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ఈశ్వరీదేవి అమ్మవారి ఆరాధన మహోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలు, భజనలు చేశారు. భక్తులు విశేషంగా తరలివచ్చారు.



చేనేత, హస్తకళా ప్రదర్శన ప్రారంభం

నెల్లూరు(బృందావనం): చేనేత, హస్తకళలను ప్రజలు ఆదరించాలని దేవదాయశాఖ జిల్లా అధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన కల్యాణ మండపంలో కళాభారతి హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్స్ ఆర్టిసన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా మేళాను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాభారతి చేనేత, హస్త కళాకారుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడారు. ప్రదర్శన జనవరి 12 వరకు రోజూ ఉదయం పది నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఉంటుందని చెప్పారు. చీరలు, డ్రెస్ మెటీరియల్స్, ఖాదీ వస్త్రాలు, బెడ్‌షీట్లు, ఆభరణాలు తదితరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. సంఘ సభ్యులు కృష్ణాకర్, హుస్సేన్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అభినందన

నెల్లూరు (టౌన్): వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు బహుమతులను సాధించారని డీకే డబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గిరి తెలిపారు. కళాశాలలో విద్యార్థులను మంగళవారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. సుమ, వెంకటరమణ, వాణితో పాటు మరో ఆరుగురు విద్యార్థులు బహుమతులను సాధించారని చెప్పారు. కళాశాల వినియోగదారుల ఫోరం కన్వీనర్ చెంచురామయ్య, సభ్యుడు వెంకటరమణ పాల్గొన్నారు.

- వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌ఐఓ శ్రీనివాసులు, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కొండయ్య, అధ్యాపకులు చంద్రకళ, పెంచలనరసింహ, ఎన్నెస్సెస్ ప్రోగ్రామ్ అధికారులు ప్రసన్న, భారతి తదితరులు పాల్గొన్నారు.



ముసురుపట్టి.. చిరుజల్లులు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. చలి తీవ్రత పెరిగింది. నగరంలో మంగళవారం ముసురుపట్టి చిరుజల్లులు కురిశాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు





ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఇలా..





గొడుగుల సాయంతో రాకపోకలు సాగిస్తున్న ప్రజలు